సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 26 । డిసెంబర్ । 2024 । పేజీలు : 19



# బోరు మన్న రైతన్న

ములుగులో భారీ వర్షం.. తడిసిన ధాన్యం



2 లో



# ఘనంగా క్రిస్మస్



అర్ధరాత్రి నుంచే చర్చిలో సందడి

మత పెద్దల ప్రార్థనలు,

స్వీట్లు పంపిణీ, గీతాలాపన

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 25: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ప్రార్థనా మందిరం క్రైస్తవ భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం అర్థ రాత్రి నుంచే ప్రారంభమైన వేడుకలు బుధవారం రాత్రి దాకా కొనసాగాయి. ఏసు జనన్నాని పురస్కరించుకుని జరుపుకునే పండుగ సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి చర్చిలకు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు చేరుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు మిగతా 2లో..

# సమ్మక్క సారలమ్మ గొప్పతనాన్ని కాపాడుకోవాలి

మేడారం పరిసరాలలో చెట్లను నాటాలి

క్యూ లైన్ల పై షెడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



2 లో

పోలీసుల ఎదుట లొంగిపోయిన

# మావోయిస్టు సభ్యురాలు


రివార్డు అందజేసిన ఎస్పీ శబరీష్

8 లో



## జిల్లా స్థాయి అధికారులపై పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు

2 లో



ప్రపంచమంతా జరుపుకునే

## ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే

కరుణాపురం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

8 లో



# ఘనంగా క్రిస్మస్

మొదటి పేజీ తరువాయి..

చేయడంతో పాటు గీతాలాపనలు, చిన్నారుల నృత్యాలతో ఆలరించారు. ఇ క అర్థరాత్రి దాటాక మత పెద్దలు కేక్ కట్ చేసి వేడుకలు ఆరంభించారు. క్రైస్తవులు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటూ స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం క్రిస్తు జనన వృత్యాంతాన్ని వివరించడమే కాకుండా ఆయన బోధనలు వివరించారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో నడుద్దామని దైవ సేవకులు అన్నారు.సేవా కార్యక్రమాలతో భగవంతున్ని మెప్పించాలన్నారు.

## జిల్లా స్థాయి అధికారులపై పోలీసు స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన వివోఏ చాడా సునీతపై 2020-21 లో వచ్చిన అవినీతి ఆరోపణలు అవాస్తవమని తాను అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని తన వివరణ గ్రామస్థాయి అధికారుల నుంచి ఆనాటి జిల్లా కలెక్టర్ కూడా వినలేదని సునీత బుధవారం అన్నారు.తన గోడు వినకుండా చివరకు వివోఏ పదవి నుంచి తప్పించారని వాపోయారు.తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని నిరూపించుకోడానికి సునీత గత కొన్ని నెలల క్రితం కోర్టును ఆశ్రయించారు.కోర్టు 2020-21 సంవత్సరంలోనిమహోదయ గ్రామైక్య సంఘం రికార్డులను లోతుగా పరిశీలించగా అందులో ఆమె అవినీతికి అక్రమాలకు పాల్పడలేదని భావించిన జనగామ కోర్టు ఆమెను వివోఏ పదవి నుంచి తొలగించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై కేసు నమోదు చేయాలని జనగామ కోర్టు ఈ నెల 22 న తీర్పు వెలువడించి స్టేషన్ ఘనపూర్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ మేరకు పోలీసులు 23 న ఆనాటి జిల్లా స్థాయి అధికారులు 12 మందిపై అప్పటి జిల్లా కలెక్టర్ సి హెచ్ శివలింగయ్య,డిఆర్డీవో రాంరెడ్డి,ఏపీడి నూరుద్దీన్,ఆదనపుకలెక్టర్ హామిత్ అన్సారీ, ఏపీఎం కవిత,డీపీఎం లు సమ్మక్క, వరలక్ష్మి,గోవర్ధన్, మారపాక ఆనందం,పూర్ణ చందర్,బానోతు రాములు,ఏలెందర్ లపై ఎఫ్ఐ ఆర్ నమోదు చేశారు.

# సమ్మక్క సారలమ్మ గొప్పతనాన్ని కాపాడుకోవాలి

తాడ్వాయి డిసెంబర్ 25మేజర్ న్యూస్ సూర్య: వచ్చేయేడాది ఫిబ్రవరిలో జరిగే మినీ జాతరకు వచ్చే భక్తుల కోసం సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం రాత్రి మేడారంలో అత్యవసరంగా పూజారులు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినీ మేడారం జాతర దృశ్య సమ్మక్క సారలమ్మ పూజరులు కలిసికట్టు జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా మినీ జాతరకు విజయవంతం చేయాలని రాబోయే పెద్ద జాతరను దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేడారం జాతర విజయవం తం లో పూజారులు,ప్రజలు భాగస్వామ్యం కావాలి. అలాగే మేడారం వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.2.80





లక్షలతో వీవీఐపీ దారిని శంకుస్థాపన చేశారు. క్యూ లైన్ పై షెడ్డుల నిర్మాణం కోసం 3 కోట్ల 8 లక్షల రూపాయల తో నిర్మాణం చేపడుతున్నామని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇబ్బందులు రాకుండా వీరవనితలు అయినా సమ్మక్క సారలమ్మ లకు 800 యేండ్ల నాటి చరిత్ర ఉంది. ఈ జాతరపు తెలుగు రాష్ట్రాల నుంచి కూడా కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కనుక జంపన్న వాగు నుండి జాతర గద్దెల వరకు రోడ్డు వెడల్పు చేసి సెంటర్ లైట్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేడారం గ్రామంలోని ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో రాజేంద్రన్ , పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్ పూజారులు దేవదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోరు మన్న రైతన్న







ములుగు రూరల్, డిసెంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగులో బుధవారం ఉదయం నుంచి కురిసిన భారీ వర్షానికి కల్లాల్లో ఆరబోసుకున్న వరిధాన్యం తడిసింది. పలువురు రైతులు ధాన్యం బస్తాలపై పరదాలు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. ములుగులోని తంగేడు స్టేడియంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగులు కేంద్రంలో ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షానికి తడవడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. తేమశాతం కోసం ఆరబోసుకుంటున్న రైతులను అకాల వర్షం ఆగం చేసింది. వర్షంలో సైతం ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. ఆరబోసుకున్న రాసుల చుట్టూ నీళ్లు చేరకుండా కాలువలు తీశారు. అధికారులు రైతులకు నష్టం కలుగకుండా కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.





## కోటగుళ్ళు దేవాలయానికి బియ్యం వితరణ



గణపురం రూరల్,డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు సంజీవని, నాగరాజు దంపతులు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి బియ్యం అందజేసిన సంజీవని నాగరాజు దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అనాథ ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని వృద్ధాశ్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ సూచన తో ఆసుపత్రి సిబ్బంది



బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది కేకు కట్ చేసి హాస్పిటల్ లోని పేషెంట్స్ కు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా అమృత వర్షిని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నర్సింగ్ ఆఫీసర్లు వృద్ధులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ జెస్సి బ్యూల , సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి ,జన్ను కుమార్ ,,గణేష్, రణధీర్, ఆకాష్, శ్యామల, సంధ్య, ప్రమీల,స్వర్ణలత, సంజీవ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్లో పది,ఇంటర్ ప్రవేశాలకు
### ప్రత్యేక గడువు పొడగింపు

గణపురం,డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి,ఇంటర్ మీడియట్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు ప్రభుత్వండిసెంబర్ 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు మరో సువర్ణ అవకాశం కల్పించినట్లు మండల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించాలని సూచించారు.

# సాయిబాబా దేవాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ఉచిత ఆపరేషన్ ఎంపికైన 30 మంది ప్రజలు
### భోజన వసతి కల్పించిన దేవాలయ
### కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్

ఏటూరునాగారం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్లో బుధవారం



రోజున శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా వందమంది కంటి పరీక్షలు చేసుకోక 30 మందికి సర్జరీకి ఎంపిక కావడం జరిగింది. వీరందరికీ భోజన వసతి కల్పించి ప్రత్యేక బస్సులో హైదరాబాద్ లోని శంకర ఐ ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం పంపించారు. వీరందరికీ ఉచితంగా గురువారం రోజున కంటి ఆపరేషన్ చేయిస్తారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదులోని శంకర ఆసుపత్రి సిబ్బంది, రాహుల్ ఐ గేర్, దేవాలయం కమిటీ కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి చిందుకూరి వెంకట్రావు,అటిక సతీష్, ఎగ్గడి జగదీష్, మాదరి తిరుపతి, బట్టు రమేష్ బ్యూటిషన్ ట్రైనర్



సరిత, బ్యూటిషన్ కోర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని వాజపేయి శత జయంతి వేడుకలు



ఏటూరునాగారం డిసెంబర్ 25మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ ఏటూరునాగారం మండలం కేంద్రంలో బుధవారం రోజున భారత మాజీ ప్రధాని భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి శతజయంతి సందర్భంగా ఏటూరునాగారం బస్టాండ్ ఆవరణలో వద్ద గాడిచర్ల రాజశేఖర్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగిన శతజయంతి వేడుకలలో భాగంగా అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం ఏటూరునాగారం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ డాక్టర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయనైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వావిలాల జనార్ధన్ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మరియు మండల ఎన్నికల ప్రముఖ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో భీష్మ పితామహుడు గా పేరుగాంచిన అటల్ బిహారీ వాజపేయి జన్మించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతు న్నందున ఈ శతజయంతి వేడుకలను ఘనంగా చేపట్టనైనది. ఈ సందర్భం గా వారిని స్మరిస్తూ ఆయన చేపట్టిన పథకాలు కనెక్ట్ ఇండియా,జాతీయ, గ్రామీణ రహదారులు, టెలికాం, మౌళిక వసతులు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకొని స్వర్ణ చతుర్భుజిని ప్రాజెక్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా విస్తృత రహదారులు వ్యవస్థ నిర్మించి గ్రామీణ సడక్ యోజన దిశా నిర్దేశం చేసిన మహోనీయుడు అని అఖండ దేశ భక్తి నమ్మిన సిద్ధాంతాలపై అచెంచల విశ్వాసం,కలుపుకపోయే మనస్తత్వం అటల్ జీ వ్యక్తిత్వాన్ని హిమాలయాలను మించేలా వాజ్ పేయ్ పార్టీ నాయకుడిగా కాకుండా ఓక జాతి నాయకుడిగా ఉండి భారతీయ జనతాపార్టీ స్థాపించి 1984 లో 2 సీట్లు ఆ స్థాయి నుండి ప్రజాధరణ పెంచి తొలి కాంగ్రెసేతర తొలి ప్రధాన మంత్రి గా పేరొందినారు.దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన రాజకీయ దురంధరుడు, ఈ భారత రత్నం రాబోవు తరాలకు చిరకాలం చెరగని ముద్ర గా అటల్ జీ శతజయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యం ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఈక మహాలక్ష్మి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, మండల సీనియర్ నాయకులు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ ,పేయ్యల రాకేష్,యువ మోర్చా మండల అధ్యక్షులు ఆతుకూరి ప్రేమలత మహిళా మోర్చా మండల ఉపాధ్యక్షురాలు పలక మమత మహిళా మోర్చా మండల కార్యదర్శి పులేశ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, డిసెంబర్ 25 మేజర్ న్యూస్: మండలంలోని చింతకుంట రామయ్య పల్లికి గ్రామానికి చెందిన గోపగాని లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె దశదిన కర్మకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు పాల్గొని ఆమె చిత్ర పటానికి నివాళుల ర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు గొపగాని కొమురయ్య కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి కుమార్, మటికి రవీందర్, దానవేణ రాయకొమురు, బొజ్జం వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్



కాటారం, డిసెంబర్ 25 , మేజర్ సూర్య న్యూస్:కాటారం మండల కేంద్రంలో నూతన వధూవరులను కాటారం తాజా మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆశీర్వదించారు. గారెపల్లి గ్రామంలో బుధవారం నల్లబుగ్గ పోసయ్య – సమ్మక్క కుమార్తె మంజుల – శ్రీకాంత్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో న కడారి విక్రమ్, కడారి శ్రీనివాస్ రామిళ్ల రాకేష్, చిలివేరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్



శాయంపేట, డిసెంబర్ 25, ( సూర్య న్యూస్): శాయంపేట ఎస్ఐ గా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. బుధవారం హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ ఎస్టి సెల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు స్వీట్లు తినిపించి అభినందనలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి నాయకులు కర్ణాకర్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శాయంపేట ఎస్ఐ జక్కుల పరమేష్ ను మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపిటిసి గడిపె విజయ విజయ్ కుమార్ యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్ గ్రామ శాఖ అధ్యక్షులు గాజె రాజేందర్ నాయకులు ధైనంపల్లి కరణ్ బాబు పాల్గొన్నారు.

### భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన

# మహోన్నతుడు అటల్ బిహారీ వాజపేయి

### బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ ( సూర్య): భారతరత్న, మాజీ భారత ప్రధాని అటల్ బిహారి వాజపేయి గారి శతజయంతి సందర్భంగా అటల్ బిహారి వాజపేయి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .అనంతరం స్థానిక ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ హిందూ జాతీయవాదాన్ని తెర పైకి తెచ్చిన రాజనీతజ్ఞుడు, భారత రాజకీయాల్లో కాషాయ జెండా ఎగరేసిన దురంధరుడు, కార్గిల్ పోరుతో భారత సైనిక శక్తిని చాటిన ప్రజాసైనికుడు, నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మహానాయకుడు ,దార్శనికతలో అపర చాణక్యుడు, రాజకీయాల్లో భీష్మ పితామహుడు భారతరత్న, మాజీ భారత ప్రధాని, అటల్ బిహారి వాజపేయి గారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టాణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు మరియు గూడూరు సందీప్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి రాము మరియు గంధం రాజు, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి బచ్చు వెంకటేశ్వర్ రావు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, పోనుగొంటి రవీంద్ర చారి, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, ఠాకూర్ ప్రత్యక్ష సింగ్, ఎస్టి మోర్చా పట్టణ



అధ్యక్షులు బానోతు రాజేందర్ సీనియర్ నాయకులు పొదిల్లా రామచందర్, వల్లే పర్వతాలు,గుగులోతు తిరుపతి, దికొండ సునీల్ పట్టణ యువ మోర్చ అధ్యక్షులు తప్పేట్ల సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు థౌటం నిశాంత్, కందికొండ శ్రీనివాస్, వరంగంటి రాజ్ కుమార్, పురాని దేవేందర్, సంపత్, కనుక గణేష్, పార్టీ నాయకులు, యువ మోర్చ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

పర్వతగిరి ( డిసెంబర్ 25 )సూర్య న్యూస్: క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకోని పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామ సమీపంలోని బెరచా బాపిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.అనంతరం ఏనుగల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ – కుమారస్వామి పేద క్రైస్తవులకు చీరలను పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆ ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు..వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల





కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు. నా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగుల కోసం అంబేద్కర్ ఈ క్లాసెస్ అనే ఆప్ యాప్ ద్వారా ఆన్లైన్ లో విద్యార్థి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించామన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు...దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశాన్నారు...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్, చౌటపల్లి పిఏసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొలి పద్మ – కుమారస్వామి, పాస్టర్ డేవిడ్, మాసాని రవి, భాస్కర్, తో పాటు దైవజనులు దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

### రైతును రాజు చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం

### ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి

### బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్): గోదావరి జలాలతో ములుగు జిల్లాను సస్యశ్యామలంగా చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. బుధవారంములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్షం మూలన ములుగు నియోజక వర్గానికి చుక్క నీరు ఇవ్వకుండా సిద్దిపేట సిరిసిల్లకు నీళ్లను తరలించుకుపోయారని మంత్రి సీతక్క అన్నారు. రాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్త గూడ గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి ఆ రైతాంగాన్ని ఆదుకుంటామని రెండు పంటలకు నీళ్లను అందిస్తామని త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదిగా కేనాయిల్ ద్వారా లక్నవరంకు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరుగుతుందని రైతులను రాజులుగా చెయ్యడమే



మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు  ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ ,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు







## ప్రపంచ శాంతి కై ఏసుప్రభు బోధనలు

### క్రిస్టియన్,మైనార్టీలను అక్కున చేర్చుకునే ప్రభుత్వం కాంగ్రెస్

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, డిసెంబరు 25,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి  క్రిస్మస్ కేక్ కట్ చేసి నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలు అన్ని దేశాలలో జరుపుకునే పండుగ క్రిస్మస్ పర్వదినం అని అన్నారు. తదనంతరం చెన్నారావుపేట తిమ్మారాయినీపాడ్ గ్రామంలో పునీత్ రాయప్ప బోధన పీఠం దేవాలయం చర్చ్ లో క్రిస్మస్ వేడుకలలో  పాలుగొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఏసుప్రభు ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ ప్రభువును కోరుకుంటున్నాను అన్నారు.ప్రపంచ శాంతికై ఏసుప్రభు బోధనలు చేశారని ప్రజలు శాంతియుత మార్గంలో పయనిం చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు విద్యార్థి సంఘం నాయకులు మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్



### సోదా అనిత రామకృష్ణ

పరకాల, డిసెంబర్ 25, సూర్య న్యూస్, క్రీస్తు బోధనలు ఆచరణీమని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని  పురస్కరించుకొని  పరకాల మున్సిపల్ పరిధిలో ని వెల్లంపల్లి రోడ్డు లో గల నజరేతు  ప్రార్ధన మందింలో చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ  పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ  సందర్భంగా చైర్ పర్సన్ సోదా అనిత రామ కృష్ణ మాట్లాడుతూ కరుణ, ప్రేమ  , సహనం, దయ  , త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి  మహోన్నతమైన సందేశాలు అందించారని  చెప్పారు. కార్యక్రమంలో  వైస్ చైర్మన్  రేగూరి విజయపాల్ రెడ్డి,  కౌన్సిలర్ ఏకు రాజు, పా స్టర్స్  పాల్, సదన్న తో పాటు సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చైర్ పర్సన్



పరకాల, డిసెంబర్ 25, సూర్య  న్యూస్, పరకాల వాస్తవ్యులు చెమ్మాల సరస్వతి రవీందర్ కూతరు  సంధ్యారాణి  రాజా గార్ల వివాహ కార్య క్రమం బుధవారం  ఎంఎన్ ఆర్  గార్డెన్స్ లో నిర్వహించగా పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ  వివాహ  కార్యక్రమంలో పాల్గొని  నూతన వధూవరులను  ఆశీర్వదించి వారికి  శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో  వైస్ చైర్మన్ రేగూరి  విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్  ఏకు రాజు,  కో ఆప్షన్ సభ్యులు  ఎర్రబెల్లి  భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు  మచ్చ సుమన్, ఏకు  బొబ్బిలి,  సుదమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా అన్నపూర్ణ సుమన్ కుమార్తె ల నామకరణ మహోత్సవానికి బుధవారం విజయ బాలాజీ గార్డెన్స్ భూపాలపల్లి లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి గొల్లపల్లి మాజి సర్పంచ్ తోట మానస శ్రీనివాస్ మండల బి ఆర్ఎస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిని పంచే క్రీస్తు బోధనలు ప్రపంచానికి మేలు

### టిపిసిసి ప్రతినిధి వేముల రమేష్



హనుమకొండ డిసెంబర్ 25 :మేజర్ న్యూస్ (సూర్య); శాంతిని, సౌభ్రాతృత్వాన్ని పంచేటటువంటి క్రీస్తు బోధనలు ప్రపంచానికే మేలు చేస్తాయని టి పి సి సి అధికార ప్రచార ప్రతినిధి, న్యాయవాది వేముల రమేష్ అన్నారు. హనుమకొండ బీమారం లివింగ్ ఏజ్ చర్చ్ లో పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బుధవారం వేముల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.క్రైస్తవ సోదర సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్ కటింగ్ చేసిన అనంతరం మాట్లాడుతూ యేసు క్రీస్తు అందరికీ ప్రభువు అని ,శాస్త్ర సాంకేతిక రంగాలలో మనిషి ప్రగతి సాధిస్తున్న నేపథ్యం లో మరింత కరుణ దయతో కూడిన మానవత్వం ఉన్న మనిషిగా ఉన్నతంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బొక్క మొగిలి,గిన్నారపు సదానందం, గోల్కొండ రజనీకాంత్, గోల్కొండ సురేష్ ,జన్ను సదానందం,మీసాల విజయ్,గాలి పరమేష్, పోలేపాక ప్రశాంత్ ,డేవిడ్, ప్రవీణ్, శామ్యూల్, సాంబరాజు, సునిల్, ఇమ్మానియేల్, వినయ్ ,సాయికిరణ్, ప్రభాకర్, పున్నంచందర్, వంశి, ప్రుతిక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



శాయంపేట,డిసెంబర్ 25, ( సూర్య న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ మొగిలి, ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి అన్నారు. బుధవారం మండలం లోని మైలారం గ్రామంలో బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 304 బూత్ అధ్యక్షుడిగా శ్రీరాముల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నూనె శ్రీకాంత్, పల్లెబోయిన తిరుపతి, కుక్కల వేణు, నూనె వెంకటేష్, కౌటం శివ, మస్కే దిలీప్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూతం తిరుపతి, మోతే విక్రమ్, కన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం



### ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ జిఎస్ఆర్



రేగొండ(కొత్తపల్లిగోరి),డిసెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ఎంఎల్ఏ జీఎస్ఆర్ ప్రారంభించారు.రేగొండ మండలంలోని గూడేపల్లి కి చెందిన ఎర్రబెల్లి భాస్కర్ రావు, సూదాటి నవీన్ రావు లు సంయుక్తంగా శ్రీ వేంకటేశ్వర సర్వో ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ పంపు)ను జగ్గ య్య పేట - సుల్తాన్ పూర్ గ్రామాల మధ్య ఏర్పాటు చేశారు. ఈ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాణ్యమైన పెట్రోల్, డీజిల్ను వినియోగదారులకు అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర తన వాహనానికి రూ.మూడు వేలు నగదు చెల్లించి పెట్రోల్ పోసుకున్నారు.ఈ కార్యక్రమంలో సేల్స్ అధికారులు నరేష్, ఆకాష్, నూతన మండల నాయకులు సూదన బోయిన ఓం ప్రకాష్,ఓబీసీ మండలాధ్యక్షులు పొనుగోటి వీరబ్రహ్మం, మేకల బిక్షపతి,మాజీ సర్పంచులు ఏడునూతల విజేందర్ రెడ్డి, పాతపెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, అంబాల చందు గౌడ్, కట్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు దుగ్యాల సునీత రాజేశ్వరరావు, ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ నడిపెల్లి వెంకట్రావు, మడుపు అశోక్ రెడ్డి, గంగుల రమణారెడ్డి,నిమ్మల విజేందర్, కానుగుల తిరుపతి, పత్తి తిరుపతి, ఉపసర్పంచ్ ఒడ్డాల రాజు, లెంకలపల్లి రవి,ఒడ్డాల తిరుపతి, అమ్ముల సదానందం, పల్లెవేన కుమార్, బోయిని తిరుపతి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే శ్రీధర్ బాబు పై ఆరోపణలు



### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి

కాటారం, డిసెంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: రాజకీయ లబ్ధి కోసమే మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాటారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ పలిమేల మండలంలోని భూముల విషయంలో పుట్ట మధు చేస్తున్న ఆరోపణలు దొంగె దొంగల్లో కలిసి దొంగ దొంగ అన్నట్టుగా ఉందని అన్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు పలిమెల భూ వివాదం ఆయన దృష్టికి రావడంతో రికార్డులను న్యాయ నిపుణులతో పరిశీలన చేపించి అనుభవదారుల జాబితాలో చేర్పించారని పేర్కొన్నారు.పుట్ట మధు ,బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, మంత్రి సోదరుడైన శ్రీను బాబు సిమెంట్ కంపెనీలో 50 శాతం వాట ఉందని కాంగ్రెస్ నాయకులే కంపెనీకి భూములు కట్టబెట్టారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజవర్గానికి చెందిన కొందరు మహిళ నాయకులు అధిష్టానం మెప్పు కొరకు మంత్రి శ్రీధర్ బాబు , శ్రీను బాబు పై అనుచిత వాక్యాలు చేస్తూ శునకానందం పొందుతున్నారని తెలిపారు. పలిమెల భూ వివాదంపై బహిరంగంగా చర్చకు రావాలని ఆహ్వానించారు.మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని , శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు కానీ అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్హార్ రావు మండల మాజీ జడ్పీటీసీ రాజమ్మ, శకుంతల, రజిత మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# క్రిస్మస్ వేడుకలు స్వీట్స్ పంపిణీ

భీమదేవరపల్లి డిసెంబర్ 25 సూర్య న్యూస్ : భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ భీమదేవరపల్లి మండలంలోని పలు చర్చిలలో పాస్టర్స్ ని శాలువాలతో సన్మానించి, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు మరియు అరటి పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిటుకూరి అనిల్, యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్ గౌడ్ ,కుర్ర శ్రీకాంత్, మొహమ్మద్ కైసర్ ,నిఖిల్,, ప్రశాంత్, కుర్ర నితిన్ ,తరుణ్, కిషన్ ,కుమార్ ,జగన్ ,అంజి, జైపాల్, చందు, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గణపురం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:గణపురం సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్ బల్గూరి సంపత్ రావు ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీతాలాపన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాణసంచా కాలు స్తూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మోరే రాజు, ఉమ్మల రవి, ఇంజపెల్లి సారయ్య, మల్లయ్య, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు



తరిగొప్పుల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): తన జీవితాన్ని మొత్తం దేశానికి అంకితం చేసిన గొప్ప నాయకుడని తరిగొప్పుల మండల బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు బుధవారం రోజున వాజ్పేయి 100 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అటల్ బిహారి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ భారతదేశం యొక్క స్వావలంబన మౌలిక వికాసం దేశానికి ఎనలేని కృషిచేసిన గొప్ప నాయకుడిగా ప్రసిద్ధి చెంది భారతదేశాన్ని అంతర్జాతీయంగా పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన మహానేత తన నాయకత్వంలో అంతర్జాతీయ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొని భారత దేశ కీర్తి ప్రతిష్టలను అగ్రరాజ్యాల సరసన తీసుకువచ్చిన మహానేతయని వారి సేవలో కొనియాడారు ఈ కార్యక్రమంలో రామ్ బ్రహ్మాచారి నరసింహారెడ్డి ప్రసాద్ శీను రాజు రాజేందర్ గణేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు భోదనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి




## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్25 మేజర్ న్యూస్ (సూర్య): క్రిస్టమస్ పండుగ సందర్భంగా వరంగల్ లక్ష్మిపురం వెంకట్రామా జంక్షన్ వద్ద గల బేతేస్తా బాప్టిస్ట్ చర్చ్ లో క్రీస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిధిగా వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్బంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ శాంతి కరుణ,సేవాగుణం సహనం ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటి అందరికి ఆదర్శనీయం, ఆచరణీయమన్నారు.యేసు దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,మానవత్వాన్ని చాటే యేసు క్రీస్తు బోదనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేసాయన్నారు. ప్రజలు ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని,క్రిస్మస్ సందర్బంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతి దళితులను అణచివేతకు గురి చేసింది

### రాష్ట్ర దళితుల నాయకులు కలకోల యాదగిరి




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్25,మేజర్ న్యూస్(సూర్య):మనుస్మృతి దహన దినం సందర్భంగా రాష్ట్ర దళిత నాయకుడు కలకోల యాదగిరి మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25 న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ అలాగే మహారాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బీఆర్ మోరేతో కలిసి మహారాష్ట్రలోని మహాద్ పట్టణం చౌదారు చెరువు మంచినీళ్ల పోరాటం సందర్భంగా మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేసి నేటికి 97 సంవత్సరాలు గడిచిందన్నారు.మనుస్మృతి కుల వివక్షను చూపుతూ అగ్ర వర్ణాల వారు దళితులను అవమానించే విధంగా ప్రోత్సహించిదని పేర్కొన్నారు. అంబేద్కర్ మనుస్మృతినిని దహనం చేసిన ఈ రోజున రాజ్యాంగాన్ని రక్షించుకోవడం దేశ ప్రజల కర్తవ్యమని ఆయన తెలియజేశారు.వివిధ దేశాల నుంచి అంబేద్కర్ అరువు తెచ్చిన అతుకుల బొంత రాజ్యాంగం దేశ ప్రజల సాంకృతిక జీవన విధానానికి పనికిరాదని నాటి సంఘ్ నేతలు ఎమ్మెస్ గోల్వాల్కర్ ,హెడ్గేవార్ లు ప్రకటించడం జరిగిందన్నారు.నాడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అంగీకరించకుండా మన దేశ మువ్వన్నెల జెండాను వ్యతిరేకించి స్వాతంత్ర్య ఉద్యమానికి తిలోదకాలిచ్చిన నేటి పాలకులు దేశ భక్తులుగా చెలామణి అవడం సిగ్గు చేటన్నారు.అందుకే ప్రతి ఒక్కరు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయి జన్మదిన వేడుకలు




చిట్యాల, డిసెంబర్ 25 మేజర్ న్యూస్: మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్ పాయి ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వాజ్ పాయి 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వాజ్ పాయి ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన జీవితం దేశానికి అంకితం అని, ఒక మచ్చ లేని రాజకీయ నాయకునిగా గుర్తింపు పొందాడని పేర్కొన్నారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా చేసిన ఘనత దక్కించ్చుకుని రాజకీయానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, సీనియర్ నాయకులు గజనాల రవీందర్, ఓదెల శ్రీహరి, మైదం శ్రీకాంత్, అనుప మహేష్, రావుల రాకేష్, కెంసారపు ప్రభాకర్, చెన్నవేణి సంపత్, గొపగాని రాజు, మాదారపు రాజు, మోతే కుమారస్వామి, చింతల రాజేందర్, బుర్రి తిరుపతి, రాయిని శ్రీనివాస్, గుండ మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల ఎదుట లొంగిపోయిన

# మావోయిస్టు సభ్యురాలు

### రివార్డు అందజేసిన ఎస్పీ శబరీష్

ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్) : నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సభ్యురాలు స్వర్ణక్క ములుగు ఎస్పీ శబరీష్ ఎదుట బుధవారం లొంగిపోయారు. ఈమేరకు జిల్లా ఎస్పీ శబరీష్ అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లా కలిమెల మండలం పొట్టేరు గ్రామానికి చెందిన అలువ స్వర్ణ అలియాస్ స్వర్ణక్క 2000ల సంవత్సరంలో కలిమెల ఏరియా కమాండర్ రామన్న ప్రోత్సాహంతో మావోయిస్టు పార్టీలో చేరారు. నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు చట్టిరాజా పాపయ్య ప్రొటెక్షన్ టీంలో చేరి మూడేళ్లుగా సభ్యురాలిగా, అనంతరం మరో ఐదేళ్లు జంపన్నకు ప్రొటెక్షన్ టీం సభ్యురాలిగా పనిచేశారు. 2005లో రాంపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొని తప్పించుకున్నట్లు ఎస్పీ వివరించారు. 2006లో వాజేడు మండలం కొంగాలకు చెందిన కురుసం సాయన్న, అలియాస్ జగత్ ను పెళ్లి చేసుకుంది. 2008లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందిన స్వర్ణక్క హరిభూషన్, రామన్నలకు ప్రొటెక్షన్ గా పనిచేశారు. 2017లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ కార్యదర్శిగా ఉన్న తన భర్త జగత్ గుండం ఎదురుకాల్పుల్లో మృతిచెందగా కుంగిపోయిన స్వర్ణక్క ఆరోగ్యం క్షీణించింది. కాగా మావోయిస్టు పార్టీ మనుగడసాగించే అవకాశం లేదని భావించిన అలువ స్వర్ణ, అలియాస్ స్వర్ణక్క కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయింది. కాగా, ఎస్పీ శబరీష్ రివార్డ్ అందజేశారు. మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి ప్రభుత్వ పునరావాసం కల్పిస్తుందని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, ఇన్‌చార్జి ఓఎస్డీ ఎన్ రవీందర్, సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సహాయం అందివ్వడంలోనే

# దైవత్వం ఉంటుంది




### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

### క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నెల్లికుదురు డిసెంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య): ప్రజలకు సహాయం అందివ్వడంలోనే దైవత్వం ఉంటుందనిమహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోనిసెయింట్ పీటర్ ఇంటీరియర్ బాప్టిస్ట్ చర్చ్ ప్రార్థనమందిరంలో,శ్రీ రాజ్య తండా గ్రామశివా రుధరావత్ మంగ్యతండాలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళినాయక్,పాల్గొని క్రైస్తవులకు కేక్ కట్ చేసి,క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూకరుణ, ప్రేమ, త్యాగం ,క్షమ, సహనం ,దాతృ త్వం అన్నితన జీవితం ద్వారా మానవాళికిక్రీస్తు అందించిన మహోన్నత సందేశాలను అన్నారు.ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రజలందరూ కూడా కలిసిమెలిసి ఒకరికొకరు సహకారం అందించుకోవాలని అన్నారు. ,దరావత్ తండాలో రోడ్డు కోసం ఇబ్బంది పడుతున్న తండా ప్రజలను చూసి త్వరలో నేరోడ్డు పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యదల్లయాదవరెడ్డి,స్థానిక ఎస్సు చిర్ర రమేష్ బాబు,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ



అధ్యక్షులు ప్రభాకర్,మాజీ వైసిపి జెల్లవెంకటేష్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,మాజీ ఎంపీటీసీల రాష్ట్ర నాయకులుపెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,నిర్వాహకులు రాజేంద్ర కుమార్,ధరావత్ ఆనంద్ నాయక్, నెల్లికురు పట్టణ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,పులి వెంకన్న,యూత్ అధ్యక్షులు రాజేష్,మాజీ యూత్ అధ్యక్షులు అశోక్,యాదవ సంఘం మండల అధ్యక్షులుబొల్లు లింగమూర్తి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే

### కరుణాపురం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ డిసెంబర్ 25 (మేజర్ న్యూస్); ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం, కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన సతీమణి వినయరాణితో కలసి ఈ వేడుకల్లో



నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రైస్తవ ఉద్దేశించి మాట్లాడారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ



ఆదర్శనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని తెలిపారు. అందరినీ ప్రేమించాలి, శాంతిమార్గంలో నడవాలి, పేవాభావంతో మెలగాలి' అనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా



చేసుకోవాలని కోరారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. ఈ ప్రార్థన మందిరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ డాక్టర్ పాల్సన్ రాజ్, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, పాస్టర్లు రవి పాల్ , సునీల్ ,పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఏఎంసి చైర్మన్ బండి సారంగపాణి

పరకాల,డిసెంబర్ 25, సూర్య న్యూస్: క్రిస్టియన్ సోదరులు అత్యంత వైభవంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం కృపా ప్రార్థన మందిరంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, వైస్ చైర్మన్ జయ పాల్ రెడ్డి, సింగి విండో డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్ లు పాల్గొన్ని క్రి స్టియన్ సోదరులకు, సోదరిమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.










## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్25,మేజర్ న్యూస్(సూర్య): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని నిర్మలమాత దేవాలయంలో రెవ ఫాదర్ దుగ్గింపుడి జయప్రతాప్,గోపు ప్రకాష్,టి.ఆగస్టీన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్య బలిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు యేసుక్రీస్తు నామస్మరణ చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తి పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వేకటయ్య,తాటికొండ మధు,మాతంగి దేవయ్య, చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ దశ దిశను మార్చిన ఘనుడు మాజీ ప్రధాని భారతరత్న వాజ్ పేయ్



భీమదేవరపల్లి డిసెంబర్ 25 సూర్య న్యూస్ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బిహారీ వాజ్పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని చేపట్టిన నాయకుడు.తను మొదటిసారిగా రెండవ లోక్సభకు ఎన్నికయ్యారు.3వ, 9వ లోక్సభలకు మినహాయించి 14వ లోక్సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది.ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. 2015 మార్చి 27 న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, వాజపేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేసారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజపేయికి భారతరత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజపేయి నివాసానికి తరలి వెళ్ళారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. జిల్లా నాయకులు ఊసకోయిల కిషన్. శ్రీరామోజు శ్రీనివాస్. దొంగల రాణా. శ్రీనివాస్. బొజ్జపురి పృథ్విరాజ్. బైరి సదానందం. అయిత సాయి. అయిత దీపక్. అలుగు భాస్కర్. సతీష్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి వేడుకలు



కాటారం, డిసెంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ 100వ జయంతి వేడుకలు బిజెపి మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ కూడలిలో ఏర్పాటుచేసిన వాజ్ పాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఉద్దేశంతో సుజల యోజన ను పథకాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండ మల్లారెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, రంజిత్ కుమార్, అంకయ్య, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



## నైన్ పాకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, డిసెంబర్ 25 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నైన్ పాక గ్రామంలో జరిగిన వేడుకల లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని చర్చిలో కేక్ కట్ చేశారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని అందుకు తండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు భూక్య మోహన్ కుమార్తె కర్ణ వేదణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, అందుకుతండ మాజీ ఎంపీటీసీలు కూర మహిపా ల్ రెడ్డి, భూక్య సుజాత రాజు, నాయకులు చిలుముల రమణాచారి, దాసరి తిరుపతి, మడికొండ రవీందర్రావు కట్టెకోళ్ల రాజు, ఉప్పునూతల రాజేందర్, కైరిక రాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చల్లగరిగ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ దేవదత్తం, సంఘ పెద్దలు కొల్లూరి అశోక్,



దూడపాక సుధాకర్, దూడపాక రమేష్, సన్నీ, లింగయ్య, మరియమ్మ, సుభద్ర, నేర్పటి శ్రీనివాస్, మామిడి మహేందర్, ఇనిగాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పోరుకు గ్రామ కమిటీలు కృషి చేయాలి



## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బట్టు శ్రీనివాస్

## నూతనంగా చిన్నకోడపాక గ్రామ కమిటీ నియామకం

రేగొండ(కొత్తపల్లిగోరి),డిసెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):మాదిగల హక్కుల పరిరక్షణ బాధ్యతగా ఆవిర్భవించిన ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు కృషి చేయాలని గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ కోరారు. మండలంలోని చిన్నకోడపాక గ్రామంలో బుధవారం అధ్యక్షులు బట్టు శ్రీనివాస్, మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. చిన్నకోడపాక ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా బొట్ల జంపయ్య, ఉపాధ్యక్షులుగా జూపాక మల్లేశం, బొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొట్ల రాజేందర్, కనకం రమేష్, కోశాధికారిగా కొంగర రమేష్, ప్రచార కార్యదర్శిగా బరిగల రవి, సభ్యులుగా బొట్ల కరుణాకర్, బొట్ల చిన్న జంపయ్య ,అధికార ప్రతినిధిగా కనకం రమేష్, గౌరవ అధ్యక్షులుగా బొట్ల చంద్రమౌళి,పంగ ఐలయ్య, ఒంటేరు మొగిలి, ముఖ్య సలహాదారులుగా బొట్ల సాంబయ్య, బొట్ల లక్ష్మణ్ లను నియమించామని మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ తెలిపారు.

## అటల్ బిహారీ వాజపేయి చిరస్మరణీయులు



పర్వతగిరి (డిసెంబర్ 25) సూర్య న్యూస్ : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు. బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతంగా గౌడ్ చిత్రపటానికి వేసి కేక్ కూడా కట్ చేశారు అనంతరం బండ్లు పంచిపెట్టినారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్ వినోద్ నాయక్ ఎస్టీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షపతి యాదవ్ రంగు కుమారస్వామి గౌడ్ లక్ష్మణ్ రిజర్వేషన్ రాజు కూరపాటి వెంకటేశ్వర్లు సంపత్ తదితరులు పాల్గొన్నారు

## పేదప్రజలకు సీఎంఆర్ఎఫ్ గొప్ప వరం

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాడి పెల్లి శ్రీను



నర్సింహులపేట డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ గొప్ప వరం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాడి పెల్లి శ్రీను. బుధవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బొజ్జన్నపేట గ్రామం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కృషి మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ సలహా మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు గాడిపెల్లి శ్రీను పల్లెల్లో సీతారాం రావుకు 60,000 వేల రూపాయలు మరియు 30,000 వేల రూపాయలు ఇస్సాంపల్లి సంతోష కు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పల్లెల్ల శ్రీనివాస్ రావు (మండల వర్కేగ్ ప్రెసిడెంట్ )నాగబెల్లి ముఖేష్(మండల యూత్ ఉపాధ్యక్షులు)బేతమల్ల శ్రీనివాస్ మెరుగు సురేష్ మెరుగు గణేష్ కృష్ణ దుండి మహేష్ సాట్ల రమేష్ ఎస్సంపెల్లి మధు బత్తిని యాకంబ్రం మెరుగు నరేష్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాలుగోన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలకు డీజే పర్మిషన్స్ లేవు

### వర్ధన్నపేట ఎస్ఐ బి చందర్



వర్ధన్నపేట, 25 డిసెంబర్ (మేజర్ న్యూస్ సూర్య): న్యూ ఇయర్ వేడుకలకు డీజేలు పెట్టవద్దని, డీజేలు పెట్టి వేడుకలు చేస్తే కేసులు తప్పవని వర్ధన్న పేట ఎస్ఐ బి చందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ చందర్ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ,గత సంవత్సరానికి ముగింపు చెపుతూ ఎలాంటి డీజే సౌండ్ లు పెట్టవద్దని, అదేవిదంగా మద్యం సేవించి రోడ్లపై శాంతిభద్రతలకు విగాతం కలిగించేలా పాల్పడవద్దని సూచించారు.ఒకవేళ శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గీసుగొండలో ఘనంగా వాజ్ పాయ్ శత జయంతి

గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)రెండు సార్లు దేశంలో అధికారంలోకి వచ్చామంటే వాజ్పేయి నేర్పిన సిద్ధాంతాలేనని,పల్లెలు పట్టణాలు రోడ్డు,రైల్వే కనెక్టివిటీ పెంచారని, ఒక్క ఓటుతో అధికారం కోల్పోతామని తెలిసి కూడా వెనక్కి వెళ్ళలేదన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు వాజ్పేయి చేశారని కొనియాడారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు భారతరత్న మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ శత జయంతి వేడుకలు బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై మాట్లాడారు.భారత దేశ జాతీయ రాజకీయాలలో అగ్రగన్యుడు బీజెపి పార్టీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ ఏకాత్మత మానవతా వాదాన్ని ప్రవచించిన మహోన్నత వ్యక్తి భారత ప్రధానిగా దేశ ప్రజలు ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టి పేదవారికి ఉచిత రేషన్ బియ్యం అందజేసే అంత్యోదయ కార్డులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి కార్యక్రమాలు చేపట్టి దేశాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల ఆరోగ్యం కొరకు ఆయుష్మాన్ భారత్ రైతుల కొరకు ప్రధానమంత్రి కిసాన్ సామ్మాన్ నిధి మహిళలకు వంటగ్యాస్ కొరకు ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన వంటి కార్యక్రమాలు చేపట్టి భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేసి తెలంగాణలో కూడా రామరాజ్యాన్ని స్థాపించాలని



పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రసాద్ వాజ్ పాయ్, బిజెపి జిల్లా కార్యదర్శి కూతురు రాజు, జిల్లా అధికార ప్రతినిధి చల్ల సాంబరాజు, యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తల ప్రవీణ్ చౌదరి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బూర్గుల యుగంధర్, మండల నాయకులు గడ్డమీద కొంగర రవి,బాలరాజు, ఉట్ల రసూదా రెడ్డి, ఆకుల వెంకన్న, చిలువేరి యాదగిరి, డోలె సామి, కత్తి రమేష్, కత్తి వెంకటేశ్వర్లు, కందికొండ ప్రదీప్,కందికొండ రాజు, చాపర్తి నవీన్, ముల్క సత్యనారాయణ, పాకనాథ్ శ్రీకాంత్, కోట అనిల్, కందారి మురళి,మేడిశెట్టి రాము రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అంటరాని తనాన్ని రూపుమాపాలి



## జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ బోట్ల శ్రీనివాస్

రాయపర్తి,డిసెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య):సమాజంలో అంటరాని తనాన్ని రూపుమాపాలని, ఎవరైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాల పట్ల చిన్నచూపు చూస్తే కఠినంగా వ్యవహరిస్తామని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ మనుస్మృతి ని దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మనుస్మృతి నీ వందల వేల సంవత్సరాలుగా భారత దేశంలో ఆధిపత్య కులాలు అమలు చేశాయనీ,దాని ఫలితమే దేశంలో అంటరానితనం వివక్ష చదువు భూమి లేకపోవడం జరిగిందనీ అన్నారు.దానికి వ్యతిరేకంగా పోరాడిన బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 నా డిసెంబర్ 25న మనుస్మృతి ని తగులు పెట్టడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గజావెల్లి ప్రసాద్,కొమ్ము రాజు,కాసుల శ్రీధరాచారి,బోట్ల భరత్, ఎండీ యూసఫ్, మెడీ శ్రీను,రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదరి,సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు ఎస్ఐ సురేష్



నర్సింహులపేట డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్. క్రిస్టియన్ సోదరీ,సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు ఎస్ఐ సురేష్. బుధ వారం క్రిస్మస్ పర్వదినం సందర్భం గా క్రైస్తవులందరికీ ఎస్ఐ సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు .తద్వారా మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి అమాను షత్వం నుంచి మానవత్వానికి చెడు నుంచి మంచికి దురాశ నుంచి దాతృత్వం త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు.క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని ఆయన కోరారు.

# డాక్టరేట్ పట్టా పొందిన చెన్న ప్రవీణ్ కు సన్మానం

## భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని స్నేహితుల ఆకాంక్ష



వర్ధన్నపేట,25డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట పట్టణానికి చెందిన చెన్న ప్రవీణ్ కుమార్ డాక్టరేట్ పట్టా సాధించడంపై స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.పి.హెచ్.డి అవార్డు సాధించిన ప్రవీణ్ ను స్నేహితులు బుధవారం వర్ధన్నపేటలో ఘనంగా సన్మానించారు.శాలువా కప్పి కేక్ కట్ చేసి సంతోషం పంచుకున్నారు.భవిష్యత్తులో తమ మిత్రు డు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు,అధ్యాపకులు, స్నేహితుల తోడ్పాటుతోనే తాను ఈ స్థాయికి ఎదగానని,తన పి.హెచ్.డి అవార్డును మిత్రులందరికీ అంకితం చేస్తున్నా నని ప్రవీణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీధర్, రంజన్ కుమార్,గాయల సుమన్,చెన్న సురేష్, హేమంత్,ఐత రవి,కొండేటి మధు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి నల్లబెల్లి వంశస్థుల విరాళం

గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని చారిత్రక, మహిమాన్వితమైన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్ట వద్ద, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్చి నిర్మాణం చేపడుతున్నారు.ఇదే విషయమై లక్ష్మి నరసింహ స్వామి ని తమ ఇలవేల్పుగా కొలిచే శ్రీమాన్ నల్లబెల్లి వంశస్థులు,కుటుంబ సభ్యులు ఆర్చి నిర్మాణానికి ఖర్చు భరించడానికి ముందుకొచ్చారు.ఈసందర్భంగా గుట్టను సందర్శించి, దేవాలయం చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి కి రూ68,701/- ల నగదు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి నరసింహస్వామి బ్రదర్స్, నల్లబెల్లి నందగోపాల్ బ్రదర్స్, కీ. శే నల్లబెల్లి నరసింహస్వామి బ్రదర్స్, నల్లబెల్లి నందగోపాల్ బ్రదర్స్ బంధువులు,స్నేహితులు పాల్గొన్నారు.

# మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



## టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్
## జిల్లా ప్రధాన కార్యదర్శి అసద్ మొయినుద్దీన్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి మైనారిటీ సోదర, సోదరీమణులు వచ్చి వారి యొక్క సమస్యలు వివరించి కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక 35 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ గౌరవ అధ్యక్షులు, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండి రఫీక్ అడ్వైజర్, ఎండి లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు, ఎండి మక్బూల్ పాషా జనరల్ సెక్రెటరీ, సయ్యద్ అసద్ మొయినుద్దీన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఎండి తాజుద్దీన్ ట్రెజరర్, ఎండి నయీముద్దీన్ అసోసియేట్ ప్రెసిడెంట్, ఎండి నదీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హర్షద్ వైస్ ప్రెసిడెంట్, ఎండి యూసుఫ్ పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఆసరా సుల్తానా వైస్ ప్రెసిడెంట్, జీనత్ సుల్తానా సెక్రెటరీ, ఎండి అబ్దుల్ రహీం ఆర్గనైజేషన్ సెక్రెటరీలతోపాటు మిగతా వారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా



నూతనంగా జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ సమావేశంలో తొమ్మిది మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటు వంటి అధికారులు పాల్గొనడం జరిగింది.



# భాగిర్తిపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రేగొండ,డిసెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ వేళ ప్రార్థన మందిరాన్ని అలంకరించి వేడుకలను పాస్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాస్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు బోధనలు శాంతి ఆచరణీయమని ,కరుణ, ప్రేమ, సహనం, దయ ,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మనవాళికి మహోన్నతమైన సందేశాలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెండేల ఉపేందర్, పెండేల శంకర్, పెండేల సంజీవ,కుర్రి శ్యామ్,బొక్క శంకర్,బొక్క శ్రావణ్, పసుల ప్రశాంత్, పసుల విజయ్,దాసరి సందీప్,వెల్పుగొండ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం

## చాల్సిడోన ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
## క్రైస్తవులకు బ్లాంకెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట,25డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని చాల్సి డోన ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిధులుగా హాజర య్యారు.ఈ సందర్భంగా చర్చ్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చిల సంఘుస్తులకు దుప్పట్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని వర్ధన్నపేట టౌన్ చాల్సీడోన చర్చ్ లో ప్రారంభించి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ క్రిస్మస్ ఒక ప్రాంత పండు గనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న వేడుక క్రిస్మస్ పండు గ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు తన సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు. శాంతి, సహనం,కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన యేసుక్రీస్తు మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు. కరుణామయుడు జీసస్ పుట్టినరోజున మీ జీవితంలో ఆనందాలు నిండాలని,శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటున్నానని అన్నారు.యేసుక్రీస్తు నేర్పిన మార్గంలో



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుందని,అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుందన్నారు.క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుధీర్ గౌడ్,తుమ్మల రవీందర్,కొండేటి అనిత,



వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, నాయకులు పోశాల వెంకన్న గౌడ్,అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,కమ్మగోని ప్రభాకర్ గౌడ్,సిలువేరు శ్రీధర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఇసుక డంపులు చేసినా నేరమే**

**- ఇండ్లు నిర్మించుకునే వారికి వెసులుబాటు**

**- ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఫ్రీ,రవాణా మాత్రమే చెల్లించుకోవాలి**

**- మరిపెడ,నర్సింహులపేట తహసీల్దార్ డి.సైదులు, నాగరాజు**



మరిపెడ,డిసెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):ప్రకృతి వనరు అయిన ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమ రవాణా నివారించేందుకు తీసిన ట్రెంచులు పూడ్చినా నేరంగా పరిగనిస్తామని మరిపెడ,నర్సింహులపేట తహసీల్దార్ డి.సైదులు, నాగరాజు,మరిపెడ ఎస్ హెచ్ వో బొలగాని సతీష్ హెచ్చరించారు.బుధవారం మరిపెడ మండలంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనుమతి లేకుండా మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాల పరిధిలోని ఆకేరు,పాలేరు వాగుల నుంచి ఇసుకను రవాణా చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖల నుంచి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుకను అక్రమంగా డంప్ చేసినా చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు.

**ఇండ్లు నిర్మించుకునే వారికి వెసులుబాటు..**

గ్రామాల్లో,పట్టణాల్లో ఇండ్లు నిర్మించుకునే వారు సంబంధిత గ్రామానికి సంబంధించిన కార్యదర్శుల ద్వారా రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇండ్లు నిర్మించుకునే సమయంలో సంబంధిత గ్రామ,పట్టణ అధికారికి తెలియజేస్తే వారు పరిశీలించి ఎంత మేర ఇసుక అవసరమవుతుందో పరిశీలించటం జరుగుతుందన్నారు.అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారు వాగుల్లో ఇసుకను ఫ్రీగా ఇవ్వటం జరుగుతుందని,కేవలం రవాణా ఛార్జీలు చెల్లించుకోవాలన్నారు. వాటికి సంబంధించి రవాణా కోసం వాగుల్లోకి దారిని నిర్దేశించి సంబంధిత గ్రామ వీఆర్ఏ,కార్యదర్శులకు తెలియజేయటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారు వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు,ఆదార్ కార్డు తీసుకుని తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే వాటిని పరిశీలించి గ్రామ అధికారుల సూచన మేరకు సంబంధిత రవాణాకు టోకెన్లు అందించటం జరుగుతుందన్నారు. భవిష్యత్తులు గృహ నిర్మాణాలు,ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుక కొరత ఉండకూడదన్న నిర్ణయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. చట్టాలను మీరి అక్రమ రవాణ చేస్తే శిక్షలతో పాటుగా జరిమానాలు విధించటం జరుగుతుందన్నారు.రిపీట్ గా నేరం చేసిన వారిని బైండోవర్ చేస్తామని,పదే పదే నేరం చేస్తే బైండోవర్ జరిమానాతో పాటుగా వాహనం సీజ్ చేసి కేసులు నమోదు చేయటం జరుగుతుందని హెచ్చరించారు


## మంద బాబురావు,సంతోష దంపతుల దాతృత్వం

**క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ**



కేసముద్రం,డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కేసముద్రం స్టేషన్ కు చెందిన మంద బాబురావు, సంతోష దంపతులు బుధవారం జమలాపురం లోని ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరంలో పలువురు వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంద బాబురావు,సంతోష దంపతులు మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవ అని, క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని తమకు తోచిన సహాయం చేయాలనే ఆకాంక్షతో వితంతువులకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు.కాగా సేవా భావంతో చీరలు పంపిణీ చేసిన మంద బాబురావు, సంతోష దంపతులను ప్రజలు అభినందించారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం




**- సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం**

**- రూ.2కోట్ల సీఎంఆర్ఎస్ చెక్కులు అందించిన ప్రభుత్వం**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి**

మరిపెడ,డిసెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ దేహమని,సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని,ఆపద సమయంలో వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి అన్నారు.బుధవారం ఆయన మరిపెడ మండంలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సంక్షేమం అందిస్తుందని,ఒక్క సీఎంఆర్ఎఫ్ నుంచే ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ. 2కోట్లు అందించినట్లు తెలిపారు.ప్రజా హితం కోసం డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అహర్నిషలు పాటుపడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు అన్ని విధాలా సంక్షేమాలు అందిస్తామని,మరిపెడ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. కాంగ్రెస్ పాలనలో పారదర్శకత ఉంటుందని, నిజమైన లబ్ధిదారలకు, పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.అనంతరం మండలంలోని జమ్మికుంట తండాకు చెందిన ఆంగోతు మంగీలాల్ కు రూ. 60వేలు, బోట్యాతండా కు చెందిన ధరావత్ సునితాకు రూ. 32వేలు,అదే తండాకు చెందిన ధర్మసోత్ రవికి మంజూరైన రూ. 25వేల చెక్కులను ఆయన అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్,మైనార్టీ జిల్లా నాయకుడు షేక్ అఫ్జల్, మండల నాయకులు గండి వీరభద్రం,కుడితి నరసింహ రెడ్డి,రామసహాయం రఘునందన్ రెడ్డి,బుర్ర నవీన్,జాటోతు భావ్ సింగ్, బుచ్చిమల్లు,వాంకుడోతు రవి,బోజ్యా,బుచ్చిబాబు, నరేష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన వేములపల్లి పాఠశాల విద్యార్థులు






**-విహార యాత్రలతో విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన**

**-ప్రధానోపాధ్యాయులు సంకెపెల్లి ప్రభాకర్ రెడ్డి**

దంతాలపల్లి డిసెంబర్25(సూర్య మేజర్ న్యూస్) మండలం వేములపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం విజ్ఞాన యాత్రకు వేములపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సంకెపెల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పాఠ్య పుస్తకాల్లో ఉన్న పలు చారిత్ర అంశాలపై ప్రత్యక్షంగా క్షేత్ర పర్యటనల ద్వారా ఎక్కువగా అవగాహ కల్పించాలని ఉద్యేశం తో విద్యార్థులకు ఈ విజ్ఞాన విహార యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు,పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు యాత్ర లో భాగంగా రామప్ప,లక్నవరం,మేడారం ప్రాంతాలను పర్యటించినట్లు తెలియజేసారు,వాటి చారిత్ర కథను వారికి వివరంగా అవగాహన కలిపంచినట్లు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చీకటి వెంకన్న,అబ్దుల్ వహిద్ పాషా,పాల భవాని,పులి అనిల్ మరియు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు







### చర్చిల్లో ప్ర త్యేక ప్రార్ధనలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

### ఏసుక్రీస్తు బోధనలు, ఆరాధనలతో మార్మోగిన చర్చిలు

### హితబోధ చేసిన ఆయా చర్చిల పాస్టర్లు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య ) జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రుర్ పట్టణాలతో పాటు ఆయా మండల కేంద్రాలతో పాటు పల్లెలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆసియా లోనే రెండో అతిపెద్ద చర్చి డోర్నకల్ ఎపీపని కెథిడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సెయింట్ మార్ఫ్ చర్చి, ఆయా చర్చిలల్లో ప్రత్యేక ప్రార్థన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. మరిపెడ లో ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్ర నాయక్ , పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు చర్చిలకు వెళ్లి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలో కానుకలు పంపిణీ చేశారు.

## ఇనుగుర్తి మండలంలో అందుబాటులోకి వచ్చిన అంబులెన్స్ సేవలు





### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడక గదులుగా

### మారుస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే హామీ

ఇనుగుర్తి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలో కుయ్ కుయ్ అంటూ 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.బుధవారం ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన కొత్త అంబులెన్స్ సేవలను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ రిబ్బన్ కట్ చేసి,జెండా ఊపి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి మారుమూల ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మారుస్తానని హామీ ఇచ్చారు.అడగగానే ఇనుగుర్తి మండలానికి అంబులెన్స్ ను కేటాయించిన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వైద్య అధికారుల బృందం మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎంహెచ్ఓ మురళిదర్, ప్రోగ్రామ్ మేనేజర్ బూమా నగేందర్,జిల్లా మెనేజర్ మహేష్,వైద్యాధికారి డాక్టర్ సురేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,ప్రచార కార్యదర్శి బైరు అశోక్,గంజి శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

### బోగస్ సర్టిఫికెట్లతో నియామకమైన,ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారు<sub></sub>

### భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి

### టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహారాజు





కేసముద్రం,డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): బోగస్ సర్టిఫికెట్లతో నియామకమైన, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నన్నపనేని నరసింహ రాజు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డీఎస్సీ%-%2024లో హిందీ ఉపాధ్యా యులు (లాంగ్వేజ్ పండిట్లు) గా నియమి తులైన ఏడుగురిని కొన్నాళ్లకు అర్హులు కాదని నిర్ధారించి తొలగించడం, అలాగే ఎస్‌జీటీ ఉపాధ్యా యులకు స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు)లుగా పదోన్నతులు ఇచ్చేందుకు ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో 21 పోస్టులకు ఏడుగురే దరఖాస్తు చేసుకోగా సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అందరూ అర్హులేనని పదోన్నతులు ఇచ్చిన అధికారులు, అందులో నలుగురు అనర్హులని చెబుతూ వారిని రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని,సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరిస్తే ఈ నకిలీల ఆటలు సాగేవి కావని అన్నారు.గతం నుండి ప్రమోషన్ల సమయంలో నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు తేవడం వాటితో ప్రమోషన్లు పొందడం ఆనవాయితీగా మారిందని తద్వారా నిజమైన అర్హులు ఎంతో నష్టపోతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిలోనే ఈ నకిలీ ధ్రువపత్రాలు సమర్పిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకుని ఉంటే ఇవి పునరావృతం అయ్యేవి కావని, విద్యాశాఖ సైతం అప్రతిష్ట పాలు అయ్యేది కాదని అన్నారు. చేతులు కాలాక –ఆకులు పట్టుకున్నట్లు “ అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. తప్పులు చేసే వారిపట్ల ప్రభుత్వం సింహస్వప్నంల ఉండాలే తప్ప ఉదాసీనంగా వ్యవహరించరాదని సూచించారు.లక్షల్లో ఉన్న ఉపాధ్యాయుల లో “మనం తప్పు చేస్తే శిక్షించబడ తాము “ అనే భయాన్ని తేగలిగితే తప్ప ఈ అక్రమాలను ఆపలేమని సూచిస్తూ,బోగస్ సర్టిఫికెట్లు తెస్తున్న, అక్రమాలకు పాల్పడుతున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న, వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ కఠినంగా శిక్షించా లని సురేందర్, నరసింహ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### మినిమం వెజ్ బోర్డ్ అడ్వైజరీ మెంబర్ ను

### సన్మానించిన మాజీ కార్పొరేటర్



శాయంపేట, డిసెంబర్ 25, ( సూర్య న్యూస్) శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా ఇటీవల నియమించబడ్డారు. బుధవారం వరంగల్ మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, గ్రామ పెద్దలు బాసాని లక్ష్మీనారాయణ, సామల రవీందర్,హొపరిమళ్ళ కుమారస్వామి పాల్గొన్నారు.

## చర్లపల్లి గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





పరకాల రూరల్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్:నడికూడ మండలం చర్లపల్లి గ్రామం లోని బస్టాండ్ కూడలి వద్ద గ్రామానికి చెందిన బొల్లారం నాగరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని చర్లపల్లి గ్రామ ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు కార్యాచరణ ప్రపంచ మానవాళికి ఎంతగానో ప్రభావితం చేశాయని పాపులను సైతం క్షేమించే ఓర్పు, సహనం, దర్యణికత మానవ సమాజానికి క్రీస్తు చూపిన అత్యద్భుతమైన శాంతి మార్గమన్నారు.ఈ కార్యక్రమం లో క్రైస్తవ సోదరులు గ్రామ పెద్దలు బొల్లారం బిక్షపతి,శనిగరం జోసప్,మాజీ ఎంపీటీసీ బొల్లారం అనసూర్య-ఆనందం,శ్రీను, ప్రభాకర్, సాంబయ్య,తిరుపతి(డీలర్),గ్రామ యూత్ సీఆర్ఓ శ్రీనివాస్,బొల్లారం తిరుపతి,అనిల్,వెంకటేష్, శ్రీపతి,శ్రీకాంత్, మహేష్,బాలు యువకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## షేకీనా ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలు



ఇనుగుర్తి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని షేకీనా ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో బుధవారం క్రైస్తవ మిత్రులు గ్రామ పెద్దలతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ థామస్ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్,పింగిలి శ్రీనివాస్,గండు నాగన్న,పప్పుల వెంకన్న,సంఘం పెద్దలు నాగెల్లి అమరేందర్,మునారి వెంకన్న,సురేష్,కోటి,సమ్మయ్య మరియు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**సామాజిక రుగ్మతలకు మనుస్మృతియే ప్రధాన కారణం**

**- భారత రాజ్యాంగమే అన్ని వర్గాలకు రక్షణ**

**- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్**

**- డిబీఎఫ్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతుల దహనం**

కమలాపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :- సమాజంలో నెలకొన్న అనేక అసమానతలకు,కుల వివక్షత, అంటరానితనం,స్త్రీలపై జరిగే దాడులు,దౌర్జన్యాలకు ప్రధాన కారణం మను ధర్మ శాస్త్ర మేనని అందుకే దానిని 1927 వ సంవత్సరం డిసెంబర్ 25న అంబేద్కర్ దహనం చేశారని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ తెలిపారు.బుధవారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తిలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించటానికి ముందు మను ధర్మశాస్త్రమే ఇక్కడ అమల్లో యుండి శూద్ర, అతిశూద్ర కులాలకు,స్త్రీలకు ఎలాంటి హక్కులు లేకుండా బానిసలుగా మార్చిందని,కానీ భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కవచంగా ఉంటుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ మండల అధ్యక్షుడు మోరే ఐలయ్య, నాయకులు మోరే రంజిత్, మిరపటి రవి,ముత్యాల భూషన్న,మోరే మొగిలి, ముత్యాల కొమురయ్య, మోరే సారయ్య,బొట్ల మొగిలి, మిరుపటి చిన్న రాజయ్య, మోరే సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి







**ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే**

కేసముద్రం,డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ లో విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి, షాలేము ప్రార్ధన మందిరం, బిడి తండాలోని హెబ్రోన్ ప్రార్ధన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..ప్రజల కష్టసుఖాల్లో పాలుపం చుకునేందుకు నిత్యం అందుబాటులో ఉంటానని,మహబూ బాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తి తనకు ఆ ఏసు ప్రభువు అందించాలని అన్నారు. ఆయా కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, టౌన్ అధ్యక్షులు రావుల మురళి,కేసముద్రం స్టేషన్ మాజీ ఉపసర్పంచ్ పోలేపాక నాగరాజు, దన్నసరి మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,వేముల శ్రీనివాస్ రెడ్డి, గుంటి రామచందర్ పాల్గొని క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో పాస్టర్ పిల్లి మత్తయి, డోలి రాములు, చెడిపెల్లి ఎలేందర్,చేతి సతీష్, కర్ర నరసింహారెడ్డి, పూస అంజయ్య, బనిశెట్టి వెంకటేష్, లోకేష్, పిల్లి శ్రీనివాస్, జల్లంపల్లి శ్రీనివాస్,దాసరి యాకాంబరం,పూస వెంకటేశ్వర్లు,కిరణ్, వరిపల్లి కృపాకర్, దయాకర్, పిల్లి వేణు, పూస పవన్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కట్కూరి



పరకాల రూరల్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం చర్చిలలో జరిగే క్రిస్మస్ వేడుకలలో పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కట్కూరి మాట్లాడుతూ క్రిస్టియన్స్ సోదరీ సోదరీమణులకు మరియు నాగారం గ్రామ ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రైస్తవ పెద్దలు కట్కూరిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచబోయిన అజయ్. కట్టగాని రాకేష్. బొజ్జం అనిల్ . మరియు క్రైస్తవ సోదరులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత కృపా మందిరం లో ఘనం గా క్రిస్మస్ వేడుకలు






కొత్తగూడ, డిసెంబర్ 25 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రం లోని జీసస్ ట్రూత్ మినిస్ట్రీస్ శాశ్వత కృపా మందిరం లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఫాదర్ డేవిడ్ పాల్, నేతృత్వం లో ఘనం గా నిర్వహించారు.. ఈ సందర్భం గా నిర్వహించిన ప్రార్ధనల్లో డేవిడ్ పాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవాళి అనుసరించ తగినవని, మానవులు శాంతి సౌఖ్యాలతో ధర్మబద్ధం గా జీవించాలని క్రీస్తు ప్రవచించాడని డేవిడ్ పాల్ తెలిపారు. ప్రతి ఒక్కరు రాగద్వేషాలను విడానాడి , ప్రతి ఒక్కరు క్రీస్తు బోధనలను అనుసరిస్తూ జీవించాలని ఫాదర్ డేవిడ్ పాల్ సూచించారు.క్రిస్మస్ పర్వదినం సందర్భం గా శాశ్వత కృపా మందిరం లో నిర్వహించిన . ప్రార్ధనల్లో మండలం లోని వివిధ గ్రామాలనుంచి క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**క్రిస్మస్ సందర్భం గా విందు ఏర్పాటు చేసిన ముస్లిం యువకుడు షేక్ సల్మాన్ పాషా**




కొత్తగూడ లోని శాశ్వత కృపా మందిరం లో జరిగిన క్రిస్మస్ వేడుక్షలకు హాజరైన సుమారు 150 మంది క్రైస్తవ సోదరులకు మండల కేంద్రానికి చెందిన షేక్ సల్మాన్ పాషా అనే ముస్లిం యువకుడు విందు ఏర్పాటు చేసి , తన లోని లౌకిక స్ఫూర్తి ని చాటాడు. ఈ సందర్భం గా సల్మాన్ మాట్లాడుతూ భిన్నత్వం లో ఏకత్వం అనే రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణం గానే తాను నడుచుకుంటున్నానని, తాను జన్మత ముస్లిం ను అయినప్పటికీ, ఇతర మతాలను, వారి ఆచర సాంప్రదాయలను తాను గౌరవిస్తానని, గతంలో కూడా తాను అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశానని మునుముందు కూడా కొనసాగిస్తానని సల్మాన్ తెలిపారు. కాగా క్రిస్మస్ సందర్భంగా సల్మాన్ విందు ఏర్పాటు చేయడం పట్ల పలవురు హర్షం వ్యక్తం చేశారు.

# ధర్మసాగర్ లో బిజెపి నేత అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలు





ధర్మసాగర్ డిసెంబర్ 25 (మేజర్ న్యూస్)ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ నిర్వహించుకునే ఈ రోజున భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని బిజెపి సీనియర్ నాయకుడు చిలుక విజయరావు అన్నారు. ధర్మ సాగర్ మండల కేంద్రంలో బుధవారం యువ మోర్చా అధ్యక్షులు శ్యాం సుందర అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత మాత ముద్దు బిడ్డ , భారత దేశ పూర్వ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ చేసి వాజ్పాయ్ పుట్టుక దినాన్ని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొజ్జ పెల్లి సుభాష్ మండల సభ్యత్వ కమిటీ కన్వీనర్ గాజుల సంపత్ కుమార్ , మాజీ మండల అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్ రెడ్డి,,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి దాసరి సదానందం , శ్రీరాముల విజయ్ ,గంకిడి వెంకట్ రెడ్డి , నాయకులు ఏరుకొండ సాంబరాజు, కార్తీక్,ముప్పారపు శ్రీనివాస్, గాజ కిషన్,చాడనాగరాజు, సాంబరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



మరిపెడ,డిసెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య ):ఎస్ ఎస్ టి ఈ డబ్ల్యూఏ కంపెనీ అధ్యక్షులు వాలు నాయక్,కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరాంనాయక్,ఏడిఈ రమేష్ నాయక్,ఎలక్షన్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో ఎస్ ఎస్ టి ఈ డబ్ల్యూఏ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం మరిపెడ మండలం లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్టీ అసోసియేషన్ మహబూబాబాద్ అధ్యక్షులు మాలునాయక్, అధ్యక్షులు భూక్యా సుమన్, సెక్రటరీ భూక్యా హనుమునాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరన్న, ట్రెజరర్ భూక్యా యాకుబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కార్యవర్గాన్ని పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ అన్ని వేళల్లో మీ సమస్యలు పరిష్కారం కొరకై కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు




హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య:మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా శాతబ్ది ఉత్సవాల్లో భాగంగా బీజేపీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బిజెపి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి ఎన్నో అత్యున్నత సేవలందించారని భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పులి సర్రోత్తం రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా నాయకులు పాశికంటి రాజేంద్ర ప్రసాద్, చిర్ర నర్సింగ్ గౌడ్, నర్మెట్ట శ్రీనివాస్, సంద్ర మధు, నాను నాయక్, చాంద్ పాషా, వలబోజు శ్రీనివాస్, సంపత్ రెడ్డి, ప్రసాద్, మదుచంద్ర, రాజు, తిరుపతి రెడ్డి, అభిషేక్, తిలక్, మురళీ, వినీత్, మంజుల రెడ్డి, శ్రీదేవి, తులసిపాల్గొన్నారు.

## ఇమ్మానియేల్ ప్రేయర్ గాస్పల్ చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
## ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి







హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో ఇమ్మానియేల్ ప్రేయర్ గాస్పల్ చర్చ్ ఆవరణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఏసుక్రీస్తు లోక రక్షకుడని మోక్షమునకు ఏకైక మార్గమని దైవజనులు ప్రబోధించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రసంగిస్తూ ఈనాటి యువత మద్యపానానికి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఫేస్ బుక్,వాట్సప్,ట్విట్టర్ లు వాడటం మాని బాధ్యత కలిగిన పౌరులుగా భక్తులుగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మందిరానికి వచ్చి శాంతితో బ్రతకాలని సూచించారు. మరొకసారి క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను మరియు చిన్నారిని ఆశీర్వదించిన నాగుర్ల



పరకాల రూరల్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రానికి చెందిన పంచగిరి వసంత వెంకటేశ్వర్లు కుమారుడు చిరంజీవి ప్రణీత్. రమ్య.ల వివాహా మహోత్సవానికి హాజరై తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పరకాల పురపాలక సంఘం సీతారాంపురం కు చెందినబిఆర్ఎస్ నాయకులు కవిత కిరణ్ ల కూతురు స్మికిత నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాజేష్ . రాకేష్. నర్సింగరావు. రాజు. శ్రీకాంత్. సురేందర్. మల్లయ్య. సుమన్ పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజ్ పాయి జన్మదిన వేడుకలు



పరకాల రూరల్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ పరకాల రూరల్ మండల అధ్యక్షులు ముష్కేదేవేందర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ పాయి జన్మదిన వేడుకలు పరకాల మండలం వెంకటాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి గ్రామంలోని వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8వ బూతు అధ్యక్షుడు ముష్కే భగత్. బిజెపి సీనియర్ నాయకులు ముష్కేసంతోష్. మునిగాల సంతోష్ రావు . పోల్నేని లింగారావు . పొనగంటి నర్సింగ్ రావు . మంగళపల్లి బాబు . గుజ్జుల సతీష్. మండల పవన్ కుమార్. ముష్కే రాకేష్. భోగి వంశీ. బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## వరకట్న వేధింపులు తాళ లేక వివాహిత ఆత్మహత్య
### -పెళ్ళైన నాలుగు నెలలకే విషాద ఘటన





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య ):పెళ్ళై నాలుగు నెలలు కాకుండానే అత్త మామలు,భర్త అదనపు వర కట్నం కోసం వేదిస్తుండడంతో మనస్థాపం తో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా అయోధ్య గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సీరోల్ మండలం చి%శీ%తపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన సుకన్య (22) ను మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఉబ్బపెల్లి గణేష్ కు లక్ష రూపాయల నగదు3 తులాల బంగారం ఇచ్చి వివాహం జరిపించారని వివాహం జరిగిన నాటి నుంచి అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నారని,అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధించి హతమార్చారని మృతురాలి బంధువులు ఆరోపించారని తెలిపారు. అత్తింటివారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సుకన్య భర్త గణేష్ మహబూబాబాద్ పట్టణం లోని పెట్రోల్ బంకు లో పని చేస్తుండగా సుకన్య ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో నర్సుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి, బంధువుల ఫిర్యాదు మేరకు వరకట్న ఆత్మహత్యగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని డీఎస్పీ తిరుపతి రావు తెలిపారు.

## 28న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):డిసెంబరు 28 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం కార్యాలయంలో లో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య,లు మాట్లాడుతూ2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు నరహంతక పాలనకొనసాగిస్తున్నారనివిమర్శించారు.రచయితలను,మేధావులను, కళాకారులను, హక్కుల నేతలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు. అందులో భాగంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రజా యుద్ధ పంధా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ కలయిక దోహదపడుతుందని అన్నారు.ప్రజలు,ప్రజాస్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బండారి ఐలయ్య జిల్లా నాయకులు హలవత్ లింగన్న నందగిరి వెంకటేశ్వర్లు గుజ్జు దేవేందర్ సామ పాపయ్య బట్టు చైతన్య బోనగిరి మధు తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ ఎండి జబ్బర్ తెలబోయిన కృష్ణ మురళి సుస్మంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు





హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య:సెంట్రల్ లైటింగ్ సిస్టం ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. వడ్డేపల్లి చర్చ్ నుండి ఉనికిచర్ల బైపాస్ రోడ్డు వరకు సుమారు 3 కిలోమీటర్ల మేరకు సిఎంఏ నిధులు 96 లక్షలు రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గూగులోతు దివ్యరాణి,రాజు నాయక్, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, సీనియర్ నాయకులు పోరిక రవి, భూక్య భీమ, భూక్య లింగా లావుడ్య తిరుపతి, లావుడ్య కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







**ముఖ్య అతిథిగా హాజరైన**
**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్**
**యేసు జననం పాప వినాశనం కోసం**
**విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు,**
**మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు**
**బిషప్ పిల్లి కుమారస్వామి**

కేసముద్రం,డిసెంబర్ 25: మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల విట్నెస్ ఆఫ్ ట్రూలైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు మహబూబా బాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేసారు.క్రీస్తు పుట్టుక మానవాళి పాప విమోచన కొరకే అని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. స్థానిక పాస్టర్ పిల్లి కుమారస్వామి కుటుంబం, సంఘ పెద్దలు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా డబ్ల్యుటిఎల్ఎం వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం ఆయన ఉనికికి ఆరంభం కాదని,ఆయన మానవ అవతారమెత్తి రాక మునుపు కూడా ఆయన ఆత్మ రూపిగా ఉన్నాడని, మానవులను వారి పాపముల నుండి విమోచించడం కొరకు వాక్యమై ఉన్న దేవుడు శరీరము దాల్చుకొని రక్తము చిందించి , మరణించి తిరిగి లేవడం కొరకే ఈ లోకంలో పుట్టాడని,మానవుల హృదయంలోని అంధకా రములను తొలగించి వెలుగులతో నింపడానికి వచ్చారని సందేశం ఇచ్చారు.ఈ వేడుకలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండలం అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు,వేముల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ పిల్లి మత్తయి ,డోలి రాములు, చేతి సతీష్, కర్ర నర్సింహా రెడ్డి, పూస అంజయ్య, బనిషెట్టి వెంకటేష్,లోకేష్, పిల్లి శ్రీనివాస్, దాసరి యాంకాంబ్రం,పూస వెంకటేశ్వర్లు,పూస కిరణ్ , వరిపల్లి కృపాకర్, దయాకర్,పిల్లి వేణు,పూస పవన్ తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని యేసుక్రీస్తు ప్రభువుకు పాటలు పాడుతూ ఆరాధించారు.అనంతరం వచ్చిన భక్తులందరూ సహపంక్తి భోజనాలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్






మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారంస్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరుగుతున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమ్మెకి మద్దతు పలికిన మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి విస్మరించాయి ఆ తరుణంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షునిగా ఉన్నటువంటి ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు విద్యా వ్యవస్థ చాలా కీలకమైనది ఉన్నత చదువులు చదివినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకి గవర్నమెంట్ ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారానే రిక్రూట్ అయ్యారు కాబట్టి ఎలాంటి రాజకీయ భేష్యాజాలకు పోకుండా మీరు ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులని న్యాయం చేయండి. స్మృతి ఇరాన్ పార్లమెంటులో చెప్పారు సమగ్ర శిక్ష ఉద్యోగులని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులర్ చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సినటువంటి ఒక వాటాను ప్రతి సంవత్సరం చెల్లిస్తుంది మిగతా కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వమే చూసుకొని మీరు ఇచ్చినటువంటి మాట ప్రకారం అక్కడున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా రెగ్యులర్ చేసుకోవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వర్లు శ్యాం సుందర్ శర్మ అశోక్ ఇందు భారతిమరియు కార్యవర్గం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న మరియు జిల్లాలోని 16 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ఎస్వోలు మరియు వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# లగచర్ల లంబాడీల పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి.!





**లంబాడి హక్కుల పోరాట సంఘం(ఎల్ హెచ్ పీఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే జీపూయాత్ర రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ఇంట్లో కరపత్ర ఆవిష్కరణ**

**ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరణ చేసిన మాజీ ఎంపీ సీతారాం నాయక్ ...!**

**లంబాడీల గోర్ బోలి భాషను అధికార భాష గుర్తింపు కోసం మోడీ దృష్టికి తీసుకెళ్తా**

**మాజీ ఎంపీ (ప్రొఫెసర్) సీతారాం నాయక్**

**లంబాడీల అణిచివేతకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికోడ్తాం**

**ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణలో కొడంగల్ లగచర్ల లంబాడీల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి అని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ఇంట్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ హజరై ప్రసంగించారు.తెలంగాణలో లంబాడీల సమస్యల పరిష్కారం కై లంబాడి హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో చేపట్టే లంబాడీల సమరభేరి జీపు యాత్ర కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని సీతారాం నాయక్ తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన కానీ లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వడంలో, ఆరు గ్యారెంటీలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కొనియాడారు.. ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగం లో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన చట్టాలను, రిజర్వేషన్లను తూట్లు పొడిచే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైందని,ఈ నేపథ్యంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులు చూస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో గిరిజన జాతిని అణిచివేయుటకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలమైన కుట్ర జరుపుతుందని స్పష్టం చేశారు.ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ చేపట్టే జీపు యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానని సీతారాం నాయక్ స్పష్టం చేశారు.ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ దేశంలో 18 కోట్ల జనాభా కలిగిన గోర్ బంజారాల భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని తక్షణమే అధికార భాషగా గుర్తించాలని సీతారాం నాయక్ కి భీమా నాయక్ విన్నవించారు ఈ విషయంపై ప్రధానమంత్రి మోడీ దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా హామీని అమలు చేసే బాధ్యత తీసుకుంటామని సీతారాం నాయక్ స్పష్టం చేశారు.దాంతో పాటు రాష్ట్రంలో రోజురోజుకు లంబాడీల ఆత్మగౌరభూములనులాక్కుంటున్నారని, దాంట్లో భాగంగానే లగచర్లలో లంబాడీల భూములను ఫార్మా కంపెనీ పేరుతో అన్యాయంగా గుంజుకొని అక్రమ కేసులు పెట్టి జైలు పంపారని, తక్షణమే ఆ కేసులను ఎత్తివేయాలని భీమా నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందుకనే గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ, గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, గిరిజనులను చైతన్యం చేయడానికి ఈ జీపు యాత్ర నిర్వహిస్తున్నామని భీమ నాయక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాందాస్ నాయక్,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగి లాల్ నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు బాణోత్ శ్రీను నాయక్,బాలు నాయక్,కొప్పుల కిరణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతుల దగ్ధం!






**మనధర్మశాస్త్రం అసమానతలకు అద్దం**

**మనిషిని మనిషిగా చూడని వ్యవస్థ మనుస్మృతి**

**మనుధర్మ శాస్త్రం లో స్తీలకు విద్య హక్కు లేదు, నిమ్న కులాలను గుడికి, బడికి దూరం చేసిన మనుస్మృతి**

**1927 డిసెంబర్ 25 న అంబేద్కర్ మనునర్మ శాస్త్రాన్ని దగ్ధం చేశాడు**

**పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):నిచ్చెనమెట్ల కులవ్యవస్థను తీసుకువచ్చి, కులాల ఆదారంగా వృత్తులను విభజించిన మనుధర్మ శాస్త్రం ప్రతులను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భీమ్ రావ్ నగర్ లో మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ దగ్ధం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూమనుస్మృతి అనేది ఈ దేశానికి పట్టిన ఒక విద్వేషం ప్రాచీన రాజ్యాంగంగా నాడు మనుస్మృతి ఆదారంగానే శిక్షలు, పరిపాలన కొనసాగేది, ఆ మనుస్మృతి లో నిమ్నకులాలు బడి కి, గుడికి దూరంగా ఉంచేవారు,అనేక కట్టుబాట్లతో అసమానతలతో ఉండేది మనిషిని మనిషిగా చూడనటువంటి మనుస్మృతి ని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ డిసెంబర్ 25 1927 దీనిని చించి వేసి తగలబెట్టి క్రూరత్వాన్ని అగ్నిలో కాల్చి వేశాడు, ఈ మనుస్మృతి దహనం భారతదేశానికి సరికొత్త అధ్యయనం తీసుకొచ్చింది, చైతన్యం తెచ్చింది,ఈ దేశంలో శూద్రులు ముఖ్యంగా స్త్రీలకు దళితులకు బానిసత్వపు విమోచన గా చెప్పుకోవచ్చు. రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని మళ్ళీ తెరమీదకు తెచ్చే కుట్రలు పాలకులు చేస్తున్నారు కావున బుద్ధి జీవులంతా ఒకటై ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు దార సాత్విక్, గుర్రం శరత్, పిల్లి సాయి, రంజిత్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.